31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 25 జనవరి 2026 పేజీలు : 8


## నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జనవరి 24** : ఇందిర మహిళ శక్తి సంబరాలు కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని స్థానిక కావేరీ గార్డెన్స్‌తో పాటు మెట్‌పల్లి పట్టణంలోని క్యాంప్ అవరణలో ఉన్న ఎస్ఆర్ఎస్‌పి ఫంక్షన్ హాల్‌లో మహిళా స్వశక్తి సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగర్ రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోరుట్లకు చెందిన 646 మహిళా స్వశక్తి సంఘాలకు రూ. 2 కోట్ల 62 లక్షలు, మెట్‌పల్లికి చెందిన 326 సంఘాలకు రూ. 1 కోటి 22 లక్షల విలువైన వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. అదేవిధంగా కోరుట్లలో రూ. 18.70 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు, మెట్‌పల్లిలో రూ. 16.10 లక్షల వ్యయంతో

-2లో

# జెండాల్లో కాదు..
# గుండెల్లో దేశభక్తి










### ఇక్కడ అన్ని గ్రామాల్లో జాతీయ నాయకుల విగ్రహాలే..
### దేశభక్తికి చిరునామా జగిత్యాల జిల్లా

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం

(కాలగిరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్)

దేశభక్తి అనేది ఒక రోజుకి పరిమితమైన సంబరమా? లేదా తరతరాలుగా రక్తంలో కలిసిపోయే వారసత్వమా?జెండాలు ఎగరేసే వేడుకలు దేశాన్ని గుర్తు చేస్తా యి. కానీ, దేశాన్ని జీవింపజేసేది ప్రజల గుండెల్లో నిలిచే జాతీయ భావన.ఆ భావన మాటల్లో కాదుడ ఆచరణలో కనిపించినప్పుడే గణతంత్రానికి అర్థం. తెలంగాణ గడ్డపై జగిత్యాల జిల్లాలోని కొన్ని గ్రామాలు అదే పని చేస్తున్నాయి.ఇక్కడ దేశభక్తి నినాదం కాదుడ నిత్య జీవితం. విగ్రహాలు అలంకారాలు కావుడ విలువల జ్ఞాపకాలు. స్వాతంత్ర స్ఫూర్తి పాఠ్యపుస్తకాల్లో కాదుడ పంచాయతీ ఆవరణల్లో, పాఠ శాల ప్రాంగణాల్లో, గ్రామ వీధుల్లో నడుస్తోంది. అందుకే ఈ కథనం ఒక ప్రాంతపు విశేషం మాత్రమే కాదు..

-2లో

### మహిళల ఆర్థిక అభ్యున్నతే
# ప్రభుత్వ ధ్యేయం

- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది
- రూ.7.20 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- మహాలక్ష్మి పథకం అమలకు ప్రభుత్వం చర్యలు
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**చురకలు విలేకరి, రాయికల్, జనవరి 24:** మహిళల ఆర్థిక అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో రూ. 7.20 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన,మహిళా సంఘాల కు 11 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్రాజెక్ట్, బస్సులు, వ్యాపారాలు, క్యాంటీన్, ప్రభుత్వ ఏక రూప దుస్తులు,ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా చీరల పంపిణీ, నూతన రేషన్ కార్డులు

-2లో

# జనజీవన స్రవంతిలో కలవండి

- -హాయిగా కుటుంబ సభ్యులతో జీవించండి
- -రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 24.** జనజీవన స్రవంతిలో కలిసి కుటుంబ సభ్యులతో హాయిగా గడపాలని రామగుండం పోలీస్ కమిషనర్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు. శనివారం కమీషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం అంబర్ కిశోర్ ఝా, ఎదుట 08 మంది మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ మావోయిస్టు ల లొంగిపోయారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు తెలంగాణ ప్రభుత్వం అందించే పునరావాస పథకం కింద లభించే ఫలితాలను అందజేస్తామని అన్నారు. శనివారం తేదీన నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఎనిమిది మంది మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ సభ్యులు రామగుండం కమిషనరేటు పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్నటువంటి వివిధ రకాల సహాయ సహకారాలు మరియు లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని, తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని, కమీషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం ఎదుట కమిషనరేటు కార్యాలయంలో లొంగిపోయారు.

-2లో

## హుజురాబాద్ సిఐ కరుణాకర్‌కు సన్మానం



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, జనవరి 24 :** హుజురాబాద్ టౌన్ సి ఐ కరుణాకర్ ఇటీవల ప్రతిష్టాత్మక పోలీసు ప్రతిభా పురస్కారం రాష్ట్ర ప్రభుత్వం నుండి అందుకున్న సందర్భంగా శనివారం తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆయనను సన్మానించారు. తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాడుగుల ఓదెలు ఆధ్వర్యంలో సిఐ కరుణాకర్ ను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మాడుగుల ఓదెలు మాట్లాడుతూ.. సిఐ అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని, తనవద్దకు వచ్చే సామాన్యుల సమస్యలపై వెంటనే స్పందిస్తూ.. వారికి న్యాయం చేస్తున్నారని ప్రశంసించారు. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా వ్యవహరిస్తున్నారని, ఆయనకు ఈ పురస్కారం రావడం అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని సమాజ సేవా కార్యక్రమాలతోపాటు విధి నిర్వహణలో లక్ష్యాలను సాధించాలని, మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు తొగరు బిక్షపతి,సంజీవ్,మొలుగూరి ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జనజీవన స్రవంతిలో కలవండి

**మొదటి పేజీ తరువాయి...**లొంగిపోయిన ఎనిమిది మంది వ్యక్తులు మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ వంటి విభాగాల్లో క్రియాశీలకంగా పని చేశారు. వీరు ప్రధానంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ మరియు తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహించారు. వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి.ధర్మాజీ శ్రీకాంత్, తండ్రి: భీమయ్య,సంవత్సరాలు, ప్రస్తుతం నివాసం: ఇటీక్యాల మండలం చెగ్యాం గ్రామం, వెల్గటూర్ మండలం, జగిత్యాల జిల్లా 2019 నుండి సిపిఐ (మావోయిస్టు) కోరియర్‌గా పనిచేశాడు. 2024లో వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు అయ్యాడు. జైలు నుండి విడుదలైన అనంతరం మళ్లీ తిరిగి ఛత్తీస్‌గఢ్‌లో పార్టీలో చేరి, పార్టీ మెంబర్‌గా ప్రమోషన్ పొందాడు. కంకనాల రాజిరెడ్డి, ఆజాద్, దామోదర్ వంటి సీనియర్ మావోయిస్టు నాయకులకు కొరియర్‌గా పనిచేశాడు.పొడియం కాములు, వయస్సు: 30 సంవత్సరాలు, మిలీషియా కమాండర్. స్థానిక మిలీషియా సమీకరణ మరియు నాయకత్వంలో కీలక పాత్ర పోషించాడు. 2024 లో దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్ట్ అయినాడు, మరల 2025 లో విడుదలై తన కార్యకలాపాలను కొనసాగించాడు. ముడియం జోగ, , వయస్సు: 25 సంవత్సరాలు, చైతన్య నాట్య మండలితో సంబంధం కలిగి, సాంస్కృతిక ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నాడు.కుంజం లక్కె (స్త్రీ), వయస్సు:23 సంవత్సరాలు, పార్టీ మెంబర్. భద్రు ఆధ్వర్యంలో పనిచేసింది. ఆంధ్ర ఎన్‌కౌంటర్‌లో తప్పించుకుంది. ఆ ఎన్‌కౌంటర్‌లో వరంగల్‌కు చెందిన మాచెర్ల యేసోబు ఏ జగన్ (ఆర్ సి ఎం) చనిపోయాడు.మోదం భీమ, వయస్సు:30 సంవత్సరాలు, మిలీషియా సభ్యుడు. మావోయిస్టు కి స్థానిక సహాయక కార్యకలాపాల్లో పాల్గొన్నాడు. కుంజం ఉంగా, వయస్సు:28 సంవత్సరాలు, జిపిడి కమాండర్. స్థానిక గూడాచర్య సమాచారం సేకరణ మరియు లాజిస్టిక్స్ బాధ్యతలు నిర్వహించాడు.ముడికం సుక్రం, వయస్సు:25 సంవత్సరాలు, మిలీషియా సభ్యుడు. స్థానిక ప్రాంత కార్యకలాపాలతో సంబంధం కలిగి ఉన్నాడు అని పేర్కొన్నారు. ముడియం మంగు, వయస్సు:50 సంవత్సరాలు, మిలీషియా సభ్యుడు, జంగిల్ కమిటీ కొనసాగాడు. శ్రీకాంత్ ఒక్కడే తెలంగాణ కి చెందినవాడు, మిగిలిన వాళ్ళందరూ ఛతీస్ ఘడ్ రాష్ట్రం , బీజాపూర్ జిల్లా, గంపుర్ గ్రామం, గాంగేలురు పోలీస్ స్టేషన్ పరిధికి చెందినవారు అని సిపి కిషోర్ అంబర్ ఝా పేర్కొన్నారు. రామగుండం కమిషనరేటు పోలీసు శాఖ తరుపున, అజ్ఞాతములో ఉన్న మావోయిస్టులను జన జీవన స్రవంతి లోకి రావాలిసినది గా కోరుచున్నాము. తెలంగాణ మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి రావాలని, తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాము. అజ్ఞాత మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి వచ్చినట్లయితే, తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టులకు ఇచ్చే పునరావాస పథకాలు మరియు ఇతర సహాయ సహకారాలు అందిస్తుంది. వారు స్వతంత్రంగా జీవించే విధంగా ప్రభుత్వం వారికి అన్నీవిధాల తోడ్పాటును అందిస్తుంది. లొంగిపోయిన సభ్యులకు జీవనోపాధి పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని ప్రతిఫలాలను అందజేయడానికి రామగుండం కమిషనరేటు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది అని హామీ ఇస్తున్నాం. ప్రస్తుత సమాజంలో యువత చైతన్యవంతంగా వ్యవహరిస్తున్నది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు వారు దూరంగా ఉంటున్నారు. మావోయిస్టు పార్టీలోకి రిక్రూట్మెంట్ పూర్తిగా తగ్గిపోయింది. చదువుతున్న వారు ఎవరు మావోయిస్టు పార్టీలోకి వెళ్ళడం లేదు. అజ్ఞాతం లో ఉన్న అదిలాబాద్, కరీంనగర్ జిల్లా మావోయిస్టులు కూడా వారి గ్రామాలకు తిరిగి రావాలని కోరుతున్నాం అని పేర్కొన్నారు.

# జెండాల్లో కాదు.. గుండెల్లో దేశభక్తి

**మొదటి పేజీ తరువాయి..**

దేశమంతటికీ ఒక స్ఫూర్తి సందేశం. జగిత్యాల జిల్లాలోని కోరుట్ల, మెట్పల్లి డివిజన్లతో పాటు జగిత్యాల నియోజక వర్గం లోని రాయికల్ మండలాల్లో అడుగుపెడితే ఈ ప్రశ్నలకు సమాధానం స్వయంగా కనిపిస్తుంది. ఇక్కడ దేశభక్తి ప్రసంగాల్లో కాదుడ గ్రామాల గుండెల్లో ఉంది. విగ్రహాల్లో కాదుడ ప్రజల జీవనశైలిలో ఉంది.గ్రామ ప్రవేశ ద్వారాల దగ్గర, పంచాయతీ కార్యాలయాల ఎదుట, గ్రామ చావడి, పాఠశాలల సమీపంలో నిలిచిన జాతీయ నాయకుల విగ్రహాలు ఈ నేల చరిత్రను, త్యాగాల వారసత్వాన్ని నిశ్శబ్దంగా చెప్పుకొంటుంటాయి. సుభాష్ చంద్రబోస్ విగ్రహం ముందు నిలబడితే... “ఇంకా పోరాటం ఆగలేదు” అనే హెచ్చరిక వినిపిస్తుంది. సర్దార్ వల్లభాయ్ పటేల్ శిల్పం... దేశ ఐక్యత విలువను గుర్తు చేస్తుంది. మహాత్మా గాంధీ విగ్రహం... అహింసే శక్తి అని చెబుతుంది. అలాగే బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ స్వప్నాన్ని, అల్లూరి సీతారామరాజు తిరుగుబాటు స్ఫూర్తిని, ఛత్రపతి శివాజీ ధర్మపాలనపరాక్రమాన్ని ప్రతీకలుగా నిలబెడతాయి. వీటితో పాటు అనేక గ్రామాల్లో యువతకు ఆత్మవిశ్వాసం, జాతీయభావం, సేవాభావం బోధించిన స్వామి వివేకానంద విగ్రహాలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. “లేవండిడ మేల్కొనండిడ లక్ష్యం చేరే వరకు ఆగకండి” అనే ఆయన సందేశం... ఇక్కడి యువత గుండెల్లో నినాదంగా కాదు, జీవన తత్వంగా మారింది. ఇక్కడ ఒక గ్రామంలో ఒకటే కాదు... రెండు, మూడు జాతీయ నాయకుల విగ్రహాలు ఉండటం యాదృచ్ఛికం కాదు. అది ఆ గ్రామాల ఆత్మ. “దేశం ముందు మేమంతా ఒక్కటే” అనే భావనకు నిదర్శనం.విగ్రహాల వద్ద పూలు వేసే చేతులు ఆ విలువలను కాపాడుతామని గుండెల్లో ప్రతిజ్ఞ కూడా చేస్తున్నారు. ఈ దేశభక్తి ఒక్కరోజు పుట్టింది కాదు. స్వాతంత్ర సమరం కాలం నుంచే ఈ నేలపై నాటుకుపోయింది. తండ్రుల నుంచి కుమారులకు, తాతల నుంచి మనవళ్లకు కథల రూపంలో, అనుభవాల రూపంలో, గాయాల జ్ఞాపకాల రూపంలో... దేశం అనే భావన తరతరాలుగా ప్రవహించింది.“అప్పుడు స్వాతంత్రం కోసం మా పెద్దలు చేసిన పోరాటాలే ఇవాళ మా గ్రామాలకు ఈ గుర్తింపును ఇచ్చాయి” అని చెప్పే వృద్ధుల మాటల్లో గర్వం కనిపిస్తుంది, కన్నీళ్లలో త్యాగం కనిపిస్తుంది. ఇక్కడ దేశభక్తి ఆచరణలో కనిపిస్తుంది. జాతీయ పండుగలు కార్యక్రమాలుగా కాదు... ఉత్సవాలుగా జరుపుకుంటారు. పిల్లల చేత జాతీయ గీతం పాడిస్తారు, పెద్దల నోట రాజ్యాంగ విలువలు వినిపిస్తాయి.భారతదేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఈ నెల 26న జరుపుకోనున్న వేళ... జగిత్యాల గ్రామాలు దేశానికి ఒక స్పష్టమైన సందేశం ఇస్తున్నాయి. దేశభక్తి నేర్పించాల్సిన పాఠం కాదు... జీవించాల్సిన విలువ. విగ్రహాలు నిలబెట్టడం కంటే ఆ విగ్రహాలు చెబుతున్న భావాలను నిలబెట్టడం ముఖ్యం. ఈ గ్రామాలు అదే చేస్తున్నాయి. అందుకే ఇవి కేవలం గ్రామాలు కావు... దేశభక్తికి చిరునామాలు.ఈ రోజుల్లో దేశభక్తి తరచూ నినాదాలకే పరిమితమవుతోంది. సోషల్ మీడియాలో పోస్ట్‌తో ముగిసిపోతోంది. కానీ జగిత్యాల గ్రామాలు ఒక నిజాన్ని చెబుతున్నాయి... దేశం అనేది మాట కాదు బాధ్యత. దేశభక్తి అనేది ఆవేశం కాదు ఆచరణ. స్వాతంత్రం అనేది పొందిన హక్కు మాత్రమే కాదుడ కాపాడాల్సిన విలువ. విగ్రహాలు నిలబెట్టడం సులువు. కానీ, ఆ విగ్రహాలు చెబుతున్న త్యాగాన్ని, ధర్మాన్ని, సమానత్వాన్ని తరతరాలుగా కాపాడటం గొప్ప విషయం. ఈ గ్రామాలు అదే చేస్తున్నాయి. అందుకే ఇక్కడ దేశభక్తి మసకబారలేదు. అందుకే ఇక్కడ గణతంత్రం ఒకరోజు వేడుక కాదుడ రోజువారీ జీవన విలువగా మారింది. అందుకే ఇవి కేవలం గ్రామాలు కావు... దేశభక్తికి చిరునామాలు.

# మహిళల ఆర్థిక అభ్యున్నతే...

**మొదటి పేజీ తరువాయి....**పంపిణీ తో సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఉచిత బస్సు, సబ్సిడీ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్ల పథకం లో భాగంగా విడత వారిగా లబ్ధిదారుల ఖాతాలో నిధులు జమ, దేశంలో ఎక్కడా లేని విధంగా ఏక కాలంలో రైతు రుణ మాఫీ, సన్న వడ్లకి బోనస్ అమలు చేస్తున్న ఏకైక ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.ప్రభుత్వ ఉద్యోగులను కడుపులో పెట్టుకొని చూసుకుంటూ మొదటి తారీకు జీతాలు చెల్లింపు,ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలు నూటికి నూరు శాతం అమలు చేస్తామన్నారు.గత ప్రభుత్వ కాళేశ్వరం పాపం నేటి ప్రభుత్వం పై పెద్ద పిడుగులా ప్రతి నెల కోట్ల వడ్డీ చెల్లిస్తూ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు అమలు చేస్తున్నామన్నారు.12శాతం వడ్డీ కి తెచ్చి ప్రజల నెత్తిన ప్రభుత్వం నెత్తిన పెద్ద భారం మోపారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వినతి మేరకు రాయికల్ లో అన్ని కుల సంఘాల అభివృద్ధికి,స్మశాక వాటిక,చర్చి,మజీద్ ల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానన్నారు.

రాయికల్ పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా...

రూ.7కోట్ల 20 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ...

రాయికల్ పట్టణ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. 7 కోట్ల 20 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పను భూమి పూజకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరవడం అభినందనీయమన్నారు. రాయికల్ పట్టణం లో గతంలో పని చేసిన కాంట్రాక్టర్లకు 3 కోట్ల బిల్లులు రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో ఇప్పించినట్లు తెలిపారు.రాయికల్ పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 4 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.రు.82 లక్షలతో నూతన పనులకు అనుమతులు వచ్చాయన్నారు.15 కోట్లు రాయికల్ పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు కాగా 7.20 కోట్ల లో 1 కోటి తో మున్సిపల్ పార్కు అభివృద్ధి, 20 లక్షలతో డివైడర్ పనులు,3.15 కోట్ల సిసి రోడ్లు, డ్రైనేజీ లు పనులు,1 కోటి రూపాయలతో కూడల్లా లో జంక్షన్ ల్ల ఏర్పాటు,5 కోట్ల నిధులు స్టార్మ్ వాటర్ డ్రైనేజీ కి 4 చోట్ల పెద్ద డ్రైనేజీలకి కేటాయింపు,స్మశాన వాటిక అభివృద్ధి కోసం 50 లక్షలు ,1 కోటి రూపాయలు రాయికల్,రామాజీపేట్ వీధి దీపాలు కేటాయించినట్లు తెలిపారు.మహిళా సంఘాల కు 11 లక్షల వడ్డీ లేని రుణాలు మంత్రి చేతుల మీదుగా జరగగా మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ సత్యప్రసాద్, డిప్యూటీ కలెక్టర్ రాజా గౌడ్, నాయకులు మోర హనుమండ్లు,గండ్ర రమాదేవి, కోల శ్రీనివాస్,ఏనుగు మల్లారెడ్డి, పడిగెల రవీందర్,మ్యాకల కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

### నియోజకవర్గంలో
# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి

**మొదటి పేజీ తరువాయి....**చేపట్టిన పనులకు శంకుస్థాపన చేశారు.అంతేకాకుండా 202526 విద్యా సంవత్సరానికి గాను రూ.2 లక్షల 72 వేల వ్యయంతో 3632 మంది పాఠశాల విద్యార్థుల యూనిఫామ్‌ల తయారీ పనులను మహిళా స్వశక్తి సంఘాలకు అప్పగించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేద మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిర మహిళ శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. మహిళా స్వశక్తి సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు అందించి, చిన్న వ్యాపారాలు మరియు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందని తెలిపారు.మహిళలు కుటుంబ ఆర్థిక వ్యవస్థకు పునాదులని, వారు బలపడితే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలకంటే భిన్నంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు.కోరుట్ల నియోజకవర్గ మహిళా స్వశక్తి సంఘాల సభ్యులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని, స్వయం ఉపాధితో పాటు ఇతర మహిళలకు ఆదర్శంగా నిలవాలని మంత్రి సూచించారు. మహిళల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి అని స్పష్టం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట కోర్టు ఆవరణలో న్యాయవాదిపై దాడి హేయమైన చర్య

**-బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**-కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి కోరుట్లజనవరి 24 :** సిద్దిపేట కోర్టు ఆవరణలో న్యాయవాది కుంచెం అశోక్ లీగల్ నోటీస్ పంపించారనే కారణంతో ప్రత్యర్థులు భౌతికంగా దాడి చేయడం హేయమైన దుర్మార్గమైన చర్యగా కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ తీవ్రంగా ఖండిం చారు ఇది న్యాయవ్యవస్థ పై ప్రత్యక్ష దాడిగా భావించాల్సిన అంశమని ఆయన అన్నారు. శనివారం కోరుట్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదిపై జరిగిన దాడికి నిరసనగా సిద్దిపేట జిల్లాలోని అన్ని కోర్టుల విధులను నిలిపివేసి న్యాయవాదులు కోర్టుల ఎదుట ధర్నా నిర్వహించారని తెలిపారు న్యాయవాదులపై జరుగుతున్న దాడులు ఆందోళనకరంగా మారాయని ఇవి ప్రజాస్వామ్యా నికి తీవ్ర ప్రమాదకరమని ఆయన వ్యాఖ్యానించారు న్యాయవాదు ల భద్రతను కాపాడాలంటే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను తక్షణమే అమలులోకి తీసుకు రావాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు సిద్దిపేట న్యాయవాదిపై జరిగిన దాడికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం పోలీస్ శాఖను కోరారు న్యాయవాదుల భద్రతకు పూర్తి భరోసా కల్పించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ హెచ్చరించారు.

### భవన నిర్మాణ రంగ కార్మికులు లేబర్ కార్డును

# సద్వినియోగం చేసుకోవాలి : ఏఐటీయూసీ



**చురకలు ప్రతినిధి కోరుట్లజనవరి 24 :** భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న 14 రకాల కార్మికుల సంక్షేమం కోసం లేబర్ కార్డులు స్వీకరించేందుకు అర్హులైన ప్రతి కార్మికుడు దరఖాస్తు చేసుకోవాల ని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు శనివారం పిలుపునిచ్చారు జగిత్యాల జిల్లా కోరుట్ల డివిజన్ కేంద్రంలోని మూడవ వార్డు మాదాపూర్ కాలనీ మెయిన్ బస్టాండ్ వద్ద ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జెండాకు అరుణ పతాకాన్ని ఎగరవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న 18 సంవత్సరాలు నిండి 58 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి కార్మికుడు లేబర్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు లేబర్ కార్డు ద్వారా కార్మికుడి కూతురు వివాహానికి రూ.30,000, అలాగే ప్రసూతి సౌకర్యం కోసం రూ.30,000 చొప్పున రెండు కాన్పుల వరకు ఆర్థిక సహాయం అందించ బడుతుందని తెలిపారు అదేవిధంగా ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి చెందితే రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం కార్మిక కుటుంబానికి అందజేయబడు తుందన్నారు కావున ప్రతి కార్మికుడు బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ రేషన్ కార్డు జిరాక్స్ కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు జిరాక్స్‌లను జతచేసి దరఖాస్తు పూర్తి చేసి కార్మిక సంఘం ద్వారా లేబర్ ఆఫీసర్‌కు అందజేయ వచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం ఏఐటీయూసీ కార్యదర్శులు ఎండి ముక్రం ఎం.ఎం.రాధ ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి రామిల్ల రాంబాబు ఎండి అలీ చెన్న శ్రీనివాస్ అందే వంశీకృష్ణ మహేష్ జాకీర్ అబ్దుల్ వజిత్ కలీం పాషా షేక్ ముఖీమ్ ఎస్.కె.హాజర్ రుద్రంగి లక్ష్మి ఏ.వాణి అంజమ్మ ఆంధ్ర శీను తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరు బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

**-జూనియర్ సివిల్ జడ్జి ఆర్.లావణ్య**



**చురకలు విలేకరి,బీర్‌పూర్,జనవరి 24 :** ప్రతి ఒక్కరు బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని జూనియర్ సివిల్ జడ్జి ఆర్. లావణ్య అన్నారు. శనివారం రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.రత్న పద్మావతి ఆదేశాల మేరకు బీరప్పూర్ మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ పాఠశాలలో బాల్య వివాహాల చట్టం పై, పలు అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జిలు ఆర్. లావణ్య, కె.పావనిలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని, విద్యార్థులు బాల్య వివాహ చట్టం, రుతు సంబంధం శుభ్రత, విద్య యొక్క ప్రాధాన్యత, ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవడం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీర్ పూర్ ఎస్ఐ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాపర్ వైర్లను దొంగలిస్తున్న నిందితుల అరెస్టు

**-వివరాలు వెల్లడించిన జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 24 :**

జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో కాపర్వైర్లను దొంగలిస్తున్న నిందితుల అరెస్టు చేసినట్లు జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్ తెలిపారు. శనివారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం హస్నాబాద్కు చెందిన బత్తుల శ్రీధర్ తన వ్యవసాయ బావి వద్ద బిగించిన వ్యవసాయ మోటర్ కాపర్ వైర్లు దొంగలించారని, చుట్టు ప్రక్కల వ్యవసాయ మోటర్ల కాపర్ వైర్లు 10 క్వింటాళ్ల వడ్లను దొంగించారని ఫిర్యాదు చేశారని తెలిపారు. పట్టణ ఎస్ ఐ ఎస్.సధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా, శనివారం పట్టణంలోని చిన్న కెనాల్ ప్రాంతంలో ఐదుగురు మహిళలు అనుమానాస్పదం గా తిరుగుతూ కన్పించారని, వారిని విచారించగా వారు దొంగతనం చేసినట్లు విచారణలో ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితులైన బత్తుల సారవ్వ, గంట రాజవ్వ, బత్తుల సమ్మవ్వ, బత్తుల మంజుల, బత్తుల సారవ్వలు రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన వారని, వీరు గత కొంతకాలంగా పట్టణంలోని బుడగ జంగాల కాలనీలో నివాసం ఉంటూ బిక్షాటన చేస్తున్నారని, వీరి వద్ద నుండి కాపర్ వైర్లు, వడ్లను విక్రయించగా వచ్చిన రూ.62,500లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దొంగతనం కేసులో నిందితులను త్వరగా పట్టుకున్న సీఐ కరుణాకర్, ఎస్ఐ సధాకర్, సిబ్బందిని జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ అభినందించారు.

## అటవి ప్రాంతాలలో జంతువుల గణన



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (24) :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి రేంజ్ పరిధిలోని ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి, ఇబ్రహీంపట్నం బీట్ల లోని అటవి ప్రాంతాల్లో శనివారం జగిత్యాల జిల్లా డిప్యూటీ రెజ్ అటవిశాఖ అదికారి శ్రీనివాస్,బిట్ అదికారి గాండ్ల మధుసుధన్ లు శాకాహార, మాంసాహార జంతువుల గణన నిర్వహించారు. 20 నుండి 22 వరకు మూడురోజులు శాకాహార జంతువుల గణన, 23 నుండి 25 వరకు మాంసాహార జంతువుల గణన చేపట్టారు. అటవిప్రాతం లో ఉన్న జంతువులు వివరాలు సేకరించి ఉన్నత అదికారులకు నివేదిక పంపారు. ఈకార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్దులకు టి షర్ట్ల పంపిణీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (24) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని బర్దిపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో బాల బాలికల దినోత్సవం సందర్భంగా శనివారం విద్యార్థుల ప్రత్యేక ఆకర్షణ కోసం టీ షర్ట్స్ లను గ్రామ మాజీ సర్పంచ్ సంగం సాగర్ అందచేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజూ పాఠశాల కు వచ్చి శ్రద్ధగా చదివి గ్రామానికి మంచి పేరు ప్రతిష్టతలు తీసుకురావాలని విద్యార్థులకు సుచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భీంకర్ అఖిల్ , పంచాయతీ కార్యదర్శి దివాకర్, ప్రధానోపాధ్యాయుడు పవన్, మాజీ ఎస్ ఎం సి చైర్మన్ సదానందం, ప్రదీప్, సాయి విధ్యర్దులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి నర్సింహస్వామిని దర్శించుకున్న న్యాయమూర్తులు



**చురకలు విలేకరి,బీర్‌పూర్, జనవరి 24 :** బీర్ పూర్ మండల కేందర్లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీలక్ష్మి నర్సింహస్వామి ఆలయాన్ని శనివారం జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.రత్న పద్మావతి, న్యాయమూర్తులు సుగాలి నారాయణ, కె.పావని, ఆర్.లావణ్యలు సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం న్యాయమూర్తులను ఆలయ అర్చకులు స్వామివారి చిత్రపటం అందించి స్వామివారి శేషవస్త్రంతో సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డిఎస్పీ రఘుచందర్, బీర్పూర్ రాజు, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం



**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 24 :** కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్రం (ఎకనామిక్స్) ఉర్దూ మీడియం బోధన కోసం అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నడికట్ల సందీప్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఓసి, బిసి అభ్యర్థులు: పీజీలో కనీసం 55% మార్కులు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు పీజీలో కనీసం 50% మార్కులు సాధించి ఉండాలని పేర్కొన్నారు. పీహెచ్‌డీ / నెట్ / సెట్ అర్హత కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు అర్హులైన అభ్యర్థులు ఈ నెల 28వ తేదీ సాయంత్రం 4.00 గంటలలోపు తమ దరఖాస్తులను కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమర్పించాలని సూచించారు అలాగే జనవరి 29వ తేదీ ఉదయం 10.00 గంటల నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరుట్లలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించ బడుతుందని తెలిపారు మరిన్ని వివరాలకు అకాడమిక్ కోఆర్డినేటర్ ఏ. లక్ష్మణ్ 79818 74978 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# కీర్తిని పొందడానికి డబ్బులతో పనిలేదు

**-సాధనతోనే శక్తి వస్తుంది**
**-శివపురాణ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ భాస్కర శర్మ అభిభాషణ**





**చురకలు విలేకరి,జగిత్యాల, జనవరి 24 :** కీర్తిని పొందడానికి డబ్బుతో పనిలేదని,మనం చేసే పనుల వల్లే కీర్తి లభిస్తుందని భాగవత సప్తాహ ప్రవచన కర్త, అభినవ శుక, భాగవత భాస్కర భిరుద్దాన్కితులు బ్రహ్మశ్రీ బుర్రా భాష్కర శర్మ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రం గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో భాగవత సప్తాహ ప్రవచన కర్త,అభినవశుక,భాగవత భాస్కర,బిరుదాంకితులు బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర శర్మ శ్రీశివ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం శుక్రవారం 5వ రోజుకు చేరింది.ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ భాస్కరశర్మ మాట్లాడుతూ సత్ కర్మల ఫలితం,సాధనతోనే శక్తి పనిచేస్తుందన్నారు.మనిషిగా పుట్టినప్పుడు ఏం వెంట తీసుకురాలేదని,మరణం పొంది వెళ్ళేటప్పుడు ఏమి తీసుకుపోలేమని చెబుతూ మనం ఉన్నంతలో దాన, ధర్మాలు చేసి పేరు సంపాధించు కోవాలని సూచించారు.కామాన్ని వ్యతిరి కించిన అరుంధతి సృష్టిలో మంచి పేరు సంపాధించిందని చెబుతూ నూతనంగా పెళ్ళైన దంపతులకు అరుంధతి నక్షత్రాన్ని చూపెడుతూ ఆమె పవిత్ర ధర్మాన్ని నేటి తరానికి వివరిస్తున్నారని భాస్కర శర్మ కొనియాడారు.శివ మహా పురాణంలోని, అనేక ఘట్టాలతో బాటు మరెన్నెన్నో చాలా మందికి తెలియని విషయాలను చాలా చక్కగా అర్ధమయ్యేలా వివరించారు.అనంతరం భక్తులం దరికీ మహా అన్న ప్రసాదం అందించారు.అన్న ప్రసాద సేవలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్,బట్టు రాజేందర్ సత్యసాయి సేవా సమితి సభ్యులు సేవలందించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత,జిల్లా ఉప వైద్య అధికారి డా.శ్రీనివాస్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి,సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం,న్యాయ వాది గ్యానసూర్యం ,పాంపట్టి రవీందర్,చంద్రకళ, శ్రీలత, గంగ,విజయవాని,ఊటూరి కళ్యాణి, రజిత,లక్ష్మి,కళ్యాణి,నరేందుల అమర్, ఊటురి భాస్కర్,ఊటూరి లక్ష్మీనరసింహా రావు, ఊటూరి వేణుగోపాల్, కొత్తపెల్లి శ్రీనివాస్, ఊటూరి శ్రీనివాస్, ఊటురి ప్రసాద్, ఊటూరి మహేష్, ఊటూరి పుల్లయ్య, పాంపట్టి సులోచన, దేవరశెట్టి జనార్దన్, నాగభూషణం, ఊటూరి హరీష్, భక్తులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డి మీద ఉన్న ప్రేమ బిజెపి కార్యకర్తలపై లేదా..?

**-ఎంపీ అరవింద్ ఒంటెద్దు పోకడలు మానుకోవాలి**
**-ఎంపీపై జగిత్యాల బిజెపి సీనియర్ నేతల ధ్వజం**



**చురకలు విలేకరి,జగిత్యాల, జనవరి 24 :** 40 ఏళ్ల పాటు కాంగ్రెస్ లో పని చేసిన జీవన్ రెడ్డిని కాంగ్రెస్ నాయకత్వం ఇబ్బంది పెట్టడం తనకు బాధ కలిగిస్తుందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ వ్యాఖ్యానించడాన్ని జగిత్యాల బిజెపి సీనియర్ నేతలు తీవ్రంగా ఖండించారు. శనివారం బిజెపి సీనియర్ నేతలు సీపెల్లి రవీందర్, అంకార్ సుధాకర్, బాసెట్టి ప్రభాకర్, వెంకట్రాజం,రత్నాకర్ రెడ్డి,ఎర్ర శ్రీనివాస్,నవ్వోతు సురేష్,మహేందర్ తదితరులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడిగా పోటీచేసిన ధర్మపురి అరవింద్ గెలుపు కోసం ప్రాణాలకు తెగించి పనిచేసిన బిజెపి సీనియర్ కార్యకర్తలను పట్టించుకోకుండా ఇబ్బందులు పెడుతూ పరాయి పార్టీ నాయకులపై ఎంపీ సానుభూతి ప్రకటించడం ఏంటని ప్రశ్నించారు.రెండుసార్లు పార్లమెంటు సభ్యుడిగా గెలుపొందిన ధర్మపురి అరవింద్ నిజామాబాద్ పార్లమెంటు పరిధిలోని జగిత్యాల జిల్లాలో పార్టీని ఎంతవరకు బలోపేతం చేశాడో చెప్పాలని నిలదీశారు.గత 40 సంవత్సరాలుగా పార్టీ సిద్ధాంతాన్ని నమ్ముకుని జగిత్యాలలో ప్రాణాలకు తెగించి పనిచేసిన అనేకమంది సీనియర్ నాయకులను,కార్యకర్తలను పార్టీకి దూరం చేసి ఎలాంటి ప్రజాదరణ లేని నాయకులను వెంటేసుకొని అడపాదడపా జగిత్యాలలో ప్రెస్ మీట్ పెట్టి వెళ్ళడమే తప్పా పార్టీ బలోపేతం కోసం అరవింద్ చేసిందేమీ లేదన్నారు. ఎంపిగా ఉన్న ధర్మపురి అరవింద్ గత మున్సిపల్ ఎన్నికల ప్రచారం కోసం ఒక్కసారి కూడా జగిత్యాలలో అడుగు పెట్టలేదని,కార్యకర్తలమంతా కృషిచేసి పట్టణంలో 13వేలపైచిలుకు ఓట్లను సాధించామని తెలిపారు.అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీచేసిన భోగ శ్రావణికోసం ఎంపీ తో పాటు రాష్ట్ర నాయకత్వం,జాతీయ నాయకత్వం ప్రచారం నిర్వహించినప్పటికీ జగిత్యాల పట్టణంలో కేవలం 15 వేల ఓట్లు మాత్రమే వచ్చాయన్నారు.అసెంబ్లీ ఎన్నికల అనంతరం పార్టీ కార్యకర్తలను పట్టించుకోకుండా బిజెపి ఇన్చార్జి భోగ శ్రావణి హైదరాబాదు కే పరిమితం కావడం, ఎంపీ అరవింద్ జగిత్యాలముఖం కూడా చూడకపోవడంతో కార్యకర్తలు తీవ్ర నిరాశకు గురయ్యారన్నారు.ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కనీసం కార్యకర్తలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో గెలిచే అవకాశం ఉన్న సీనియర్ పార్టీ కార్యకర్తలను కాదని ప్రజాదరణ లేని తమ అనుయాయులకు బీ ఫాంలు కట్టపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.జగిత్యాల మున్సిపాలిటీలో అన్ని క్షేత్రాలను సమన్వయపరిచి, గెలుపు గుర్రాలకే పార్టీ టికెట్లు ఇచ్చి నాయకులంతా కష్టపడితే కనీసం 15 కౌన్సిలర్ సీట్లు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.ఇప్పటికైనా ఎంపీ ధర్మపురి అరవింద్,మాజీ జిల్లా అధ్యక్షుడు మోర పెల్లి సత్యనారాయణ రావు,భోగ శ్రావణిలు తమ ఒంటెద్దు పోకడలను మానుకోవాలని లేనట్లయితే రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ తీవ్రంగా నష్టపోతుందని హెచ్చరించారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం జగిత్యాలపై ప్రత్యేక శ్రద్ధ చూపి పార్టీని ప్రక్షాళన చేయాలని కోరారు.

# సర్పంచులు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**-నూతన సర్పంచుల పరిచయ వేదికలో ఎంపీడిఓ సూచన**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 24 :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు సంబంధిత అధికారులను సమన్వయం చేసుకొని గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని వెల్గటూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట ప్రసాద్ పేర్కొన్నారు.శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచు లకు, మండల అధికారులతో ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో ఎంపీడీఓ సర్పంచులకు గ్రామాల మౌళిక వసతుల కల్పనలో భాగంగా పలు సూచనలు చేశారు.పారిశుద్యం,విద్యుత్తు,త్రాగునీరు, పచ్చదనం,పారిశుభ్రత పలు కార్యక్రమాల నిర్వాహణలో సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యలు పరిష్కరించు కోవాలన్నారు. సర్పంచులు,వివిధ శాఖల అధికారులు ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులను ఎంపీడీఓ శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేఖర్, మండల వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ఎస్టీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా రాజేందర్





**చురకలు విలేకరి, మల్లాపూర్, జనవరి 24 :** కోరుట్ల నియోజకవర్గ ఎస్టీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా మండలంలోని వేంపల్లి సర్పంచ్ గుగ్లవత్ రాజేందర్ శనివారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా వాల్గొండ తండా సర్పంచ్ ధరమ్ సోత్ సురేందర్, ప్రధాన కార్యదర్శిగా ఎఆర్ఎస్ తండా సర్పంచ్ సురేందర్, కార్యవర్గ సభ్యులుగా కేసీఆర్ తండా సర్పంచ్ గణేష్, తిమ్మాపూర్ తండా సర్పంచ్ రాజారాం, ఓబులాపూర్ తండా సర్పంచ్లు ఎన్నుకున్నారు. వీరి ఎన్నికపట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# కోరుట్ల ప్రభుత్వ హాస్పిటల్‌లో పండ్ల పంపిణీ

**-ఆర్‌జిఎన్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ సంస్థ సభ్యులు**



**చురకలు ప్రతినిధి,కోరుట్ల,జనవరి 24 :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఆర్‌జిఎన్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం గవర్నమెంట్ సివిల్ హాస్పిటల్‌లో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.సంస్థ నేషనల్ ఫౌండర్ దేవానంద నాయుడు నేషనల్ సెక్రటరీ భూక్యా శ్రీనివాస్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా ఇంచార్జి సాంబార్ మహేష్ నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. వసంత పంచమి శుభ సందర్భంగా దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని ఆసుపత్రిలో ఉన్న రోగులకు అరటి పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ మాజీద్,ముదిగొండ శిరీష, సాంబార్ సంతోష్, అడువాల ప్రభాకర్, తుమ్మనపల్లి మహేష్, ముదిగొండ గంగేష్, వడ్నాల శ్రీనివాస్, చిదురాల రాములు, కొక్కుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు మ్యాతమెటిక్స్ మెటీరియల్ ఎంతో ఉపయోగకరం

**-జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము**



**చురకలు విలేకరి,జగిత్యాల,జనవరి 24 :** విద్యార్థుల భవిష్యత్తుకు తెలంగాణ మ్యాతమెటిక్స్ ఫోరం జగిత్యాల జిల్లా రిసోర్స్ టీమ్ రూపొందించిన మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కే. రాము అన్నారు.జగిత్యాల జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎస్సేసి 202526 పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం (టీఫ్) జగిత్యాల జిల్లా రిసోర్స్ టీం రూపొందించిన మ్యాతమేటిక్స్ టీచర్స్ సపోర్ట్ గ్రూప్ స్టూడెంట్ మెటీరియల్ ను శనివారం డీ ఈ ఓ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము , ఏ ఎం ఓ చంద్రశేఖర్ రెడ్డి గారు, డీసీఈబీ కార్యదర్శి మురళీమనోహర చారి, డిసిఈబీ అసిస్టెంట్ సెక్రటరీ హాజరయ్యా రు.ఈ సందర్భంగా డిఈఓ రాము మాట్లాడుతూ టీచర్ సపోర్ట్ గ్రూప్ విద్యార్థులు గణితంలో భయాన్ని తొలగించి ధైర్యంగా పరీక్షలు రాయడానికి ఈ మెటీరియల్ దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ అధ్యయన సామగ్రి ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా, విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని పెంచే విధంగా రూపొందించబడిందన్నారు.ఈ కార్యక్రమంలో టీ ఎం ఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు వి. శ్రీకాంత్ , ప్రధాన కార్యదర్శి బస రాజగోపాల్ , ఆర్థిక కార్యదర్శి ఎం. లక్ష్మీకాంత్ , వి వి.వెంకటస్వామి , అశోక్ ఎర్రబెల్లి సభ్యులు టి. శ్రీనివాస్, ప్రవీణ్, వేణు తదితరులు పాల్గొన్నారు.జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఈ మెటీరియల్‌ను సమర్థవంతంగా అమలు చేసి వంద శాతం ఫలితాలు సాధించాలని వక్తలు పిలుపునిచ్చారు.జగిత్యాల జిల్లాలో గణిత ఫలితాల మెరుగుదలకు ఒక మైలురాయిగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# అవినీతికి పాల్పడలేదని ప్రమాణం చేయడానికి నేను సిద్ధం

### -42వ డివిజన్ కాంగ్రెస్ నేత డాక్టర్ రాజన్న




**చురకలు విలేఖరి, కరీంనగర్., జనవరి, 24 :** 42వ డివిజన్ కాంగ్రెస్ నేత డాక్టర్ రాజన్న గారు నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.మాజీ మేయర్ సునీల్ రావు గతంలో తనపై మోపిన ఆరోపణలను ఖండిస్తూ డాక్టర్ రాజన్న గారు తీవ్రస్థాయిలో మండి పడ్డారు.మాజీ మేయర్ గా సునీల్ రావు ఎంత అవినీతికి పాల్పడ్డారో నగర ప్రజలందరికీ తెలుసని, రాజకీయాలలో విమర్శలు ఆరోపణలు చేసే విషయంలో ఒక పద్ధతి ఉంటుందని దానికి భిన్నంగా కుక్కలు పందులు అంటూ అసభ్యకరంగా అభ్యంతరకరంగా వ్యాఖ్యలు చేస్తూ ఆరోపణలు చేయడం సునీల్ రావు కి తగదని, ప్రజా సేవ చేయాలని వచ్చిన వెలిచాల రాజేందర్ రావు కాంట్రాక్టర్ గా దోచుకున్నారని, దున్నపోతు అని మనిషిని పోల్చుతూ ఆరోపణలు చేయడం, అవినీతి అనకొండ రీతిగా అవినీతికి పాల్పడ్డారంటూ వ్యాఖ్యలు చేయడం, నేను నా ఉద్యోగంలో భాగంగా గొర్రెలు అమ్ముకున్నానని అనుచిత వ్యాఖ్యలు చేసినారు, సునీల్ రావు చదువుకొని ఉంటే ఈ వ్యాఖ్యలు చేసే వారు కాదని కొంత విజ్ఞతతో మాట్లాడాలని, నేను అవినీతికి పాల్పడి ఉంటే ఎప్పుడో జైలుకు వెళ్లే వాడినని, సరెండర్ కు సస్పెన్షన్కు తేడా తెలియని సునీల్ రావు ఐదు సంవత్సరాలు మేయర్ గా ఎలా ఉన్నారు అర్థం కావడంలేదని, సిమెన్ (వీర్యం) ఎలా తయారు చేస్తారు, ఎలా సప్లై చేస్తారు అనే విషయంలో కేవలం డాక్టర్లకు మాత్రమే అవగాహన ఉంటుందని తెలుసుకోవాలి, వ్యవహారం అంతా ఢిల్లీ ఎన్డిటిపి ఆధ్వర్యంలో నడుస్తుంది, దీనిపై అవగాహన లేకుండా అధ్వానంగా మాట్లాడవద్దని, నువ్వు గతంలో కాంగ్రెస్లో పనిచేసినప్పుడు జగపతిరావు గారి దగ్గర ఎమ్మెస్సార్ దగ్గర పొన్నం ప్రభాకర్ దగ్గర కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లి మేయర్ అయినావు మేయర్ పదవి ముగిసిన తర్వాత వినోద్ కుమార్ ను మోసం చేసి మళ్లీ నీ రాజకీయ స్వలాభం కోసం బిజెపిలో చేరినావు, ఇప్పుడు బండి సంజయ్ ని ఏమి చేయాలనుకుంటున్నావు, బండి సంజయ్ సునీల్ రావు విషయంలో జాగ్రత్తగా ఉండాలి, నాపై వచ్చిన ఆరోపణలను తిప్పి కొట్టడానికి నేను సిద్ధంగా ఉన్నాను.నేను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని తెలిపారు కలెక్టరేట్ హెలిపాడ్ వద్ద ఉన్న హనుమాన్ గుడి వద్ద తడి బట్టలతో వచ్చి ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నాను నువ్వు మేయర్ గా ఇలాంటి అవినీతికి పాల్పడలేదని ప్రజల సొమ్ము దోచుకోలేదని నిరూపించదల్చుకుంటే నువ్వు కూడా తడి బట్టలతో వచ్చి హనుమాన్ గుడి వద్ద దేవుని పాదాలపై ప్రమాణం చేయాలి అని డిమాండ్ చేస్తున్నాను.రాజకీయంగా ఎదిగింది నువ్వైతే కష్టార్జితంతో ఉద్యోగం చేసి ఎదిగింది నేను.నేను ఎలాంటి వ్యక్తినో ఎవరి వద్ద శిష్యరికం చేశారో మీకు తెలుసు మీ పని మీరు చేసుకుంటే బాగుంటుంది.ఎప్పుడైనా మంచితనమే గెలుస్తుంది తప్ప అవినీతి కాదు, నీ గడీలోకి రానివ్వకుండా అందరిని బెదిరించావు నువ్వు ఒక మేరి స్థానంలో ఉన్నావు కనుక నీతో పనులు అవుతాయని వచ్చిన వారిని బలహీన వర్గాలకు చెందిన వారిపై ఇంటి లోపల దొరలాగా ఉంటూ బయటికి వచ్చిన మీకోసం నేను ఏదైనా చేస్తాను ఎంతైనా చేస్తాను అంటూ రాజకీయ డ్రామా చేస్తావు.నన్ను ఏమాత్రం ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తే ఆర్టిఐ ద్వారా నా దగ్గర ఉన్న ఆయుధాలలో ఒక ఆయుధాన్ని ప్రయోగించినా నేను లోక్సత్తా ఎం శ్రీనివాసు శిష్యుని వారు ఎవరికి భయపడరు అది మీకు తెలుసు నేను కేవలం చావుకు తప్ప నీ పిల్ల బెదిరింపులకు భయపడేది లేదు అని హెచ్చరిస్తున్నాను. కలెక్టర్ మంత్రిగారు నన్ను మళ్లీ పెద్ద పెల్లికి ఎందుకు పోస్టింగ్ ఇచ్చారు తెలుసుకోవాలని వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేస్తే ప్రతి ఆరోపణలు చేయవలసి వస్తుందని తెలుసుకోవాలని, నన్ను ఆదరించే విషయం డివిజన్ ప్రజలు చూసుకుంటారని ఇక నుండి మీ అవినీతి చిట్టా బయట పెట్టడానికి నా దగ్గర ఆధారాలు చాలా ఉన్నాయని సమయం సందర్భం వచ్చినప్పుడు తప్పకుండా అవి బయట పెడతానని హెచ్చరించారు.ఈ పత్రిక విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు లయాక్, మహమ్మద్ చాంద్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత

### -ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్
### -జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 24 :** ఓటు హక్కు వినియో గించుకోవడం అందరి బాధ్యత అని ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.మై ఇండియా..మై ఓట్ అనే థీమ్‌తో 16వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలను జిల్లా సమీకృత కార్యా లయాల సముదాయంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల ఉద్యోగులు భారతదేశ పౌరుల మయిన మేము,ప్రజాస్వామ్యం పై విశ్వాసంతో,మనదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత,ప్రశాంత ఎన్నికల ప్రాభ వాన్ని నిలబెడతామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతీ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము.లి అని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడారు.జిల్లాలో ఇటీవల గ్రామపంచాయతి ఎన్నికలు అందరి సహకారంతో ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఓటర్ నమోదు,ఎథికల్ ఓటింగ్‌పై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవంగా వేడుకలు నిర్వహి స్తామని వివరించారు.18 ఏండ్ల వయసు వచ్చిన వారు అందరూ ఓటు వేయవచ్చని, నిర్ణీత వయసు వచ్చిన వారు అన్ని ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉందని తెలిపారు.ఓటు హక్కు నమోదు అనేది నిరంతర ప్రక్రియ అని, దీనికి ఎంతో మంది అధికారులు సేవలు అందిస్తారని పేర్కొన్నారు.ఓటర్లకు సన్మానం ఎక్కువ సార్లు ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ ఓటర్లు, నూతనంగా ఓటు హక్కు వచ్చిన యువ ఓటర్లను ఇంచార్జి కలెక్టర్, అదనపు కలెక్టర్ శాలువాతో సన్మానించారు. అలాగే నూతన ఎపిక్ కార్డులు అందజేసి,అభినందించారు.కార్యక్రమా ల్లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, సీపీఓ శ్రీనివాసాచారి ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 10లైట్లను అందజేసిన ఏఎంసీ చైర్మన్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 24 :** కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో ఈనెల 27 నుంచి జరిగే సమ్మక్క సాలమ్మ జాతరకు గాను కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు పది డూమ్ లైట్ లను అందజేశారు. తన వంతుగా 10 లైట్లు అందజేస్తున్నానని ఆయా లైటులను గ్రామ సర్పంచ్ జంగిలిపోచాలు, సమ్మక జాతర కమిటీ చైర్మన్ పిడుగు శంకర్ లకు అందజేశారు. ఈ సందర్భంగా వైనాల రాజుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిడుగు నరసయ్య, జంగిలి కనకయ్య, రఫీక్, వేముల సత్యనారాయణ, లల్లు, పోల్ దాసరి సది, నల్లెల్లి శంకర్ పటేల్, కామెరా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలిక శస్త్ర చికిత్సకు పాలకవర్గం ఆర్థిక సహాయం

### -రూ.6,500 ఆర్థిక సాయం అందజేత
### -కృతజ్ఞతలు తెలిపిన బాలిక కుటుంబ సభ్యులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 24 :** ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో మిడిదొడ్డి భాగ్య-మల్లేష్ ల కూతురు మిడిదొడ్డి సాత్విక (10) గత కొన్ని నెలలుగా వెన్నుముక సమస్యతో బాధపడుతుంది, వీరిది నిరుపేద కుటుంబం అట్టి విషయం తెలుసుకున్న పాలకవర్గం నేడు వారి కుటుంబానికి సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి-శ్రీనివాస్ రెడ్డి,ఉపసర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి మరియు పాలకవర్గం చేతుల మీదుగా 6500/-రూపాయలు తన కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పంతుల వారి సంతోష్, కారోబార్ జక్కుల మహేందర్,మరియు వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 24 :** ఎల్లారెడ్డిపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని జాతీయ సేవా పథకం (చీూూ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ క్యాతం సత్యనారాయణ, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి గజ్జెల గంగాధర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని, ముఖ్యంగా యువత తప్పనిసరిగా ఓటరు నమోదు చేసుకుని ఎన్నికల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ క్యాతం సత్యనారాయణ మాట్లాడుతూ, జాతీయ ఓటరు దినోత్సవం వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పౌర బాధ్యతలు, ప్రజాస్వామ్య విలువలు పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ఓటరు అవగాహన ప్రతిజ్ఞ చేయించగా,స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణలో భారత ఎన్నికల సంఘం పాత్రను వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వాసరవేని పరుశు రాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, నిరటి విష్ణు ప్రసాద్, బుట్ట కవిత, జతోటు శ్రీను, అనుముల రవిచంద్ర, వెల్దండి సౌమ్య, ఆగోళం గౌతమి పాల్గొన్నారు. అలాగే నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీవిద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 24 :** క్రీడల్లో గెలుపు ఓటములు సహజం అని రామగిరి మండలం ముస్త్యాల మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు క్రికెట్ పోటీల్లో సుందిళ్ల క్రికెట్ జట్టు విజయం సాధించి పదివేల రూపాయలను గెల్చుకుంది. రన్నర్పుగా గడ్డం పల్లె జట్టు గెలుపొంది 5000 రూపాయలను గెల్చుకుంది. ఆయా ప్రైజ్ మనీని మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు క్రీడాకారులకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మరిన్ని క్రీడలు నిర్వహిస్తామని వారు తెలిపారు. అలాగే క్రీడాకారులకు ఈ సందర్భంగా ప్రతి టీంకు టీ షర్టు అందజేశారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్‌కి సునీల్‌రావు వెన్నుపోటు పొడవడం తథ్యం

**-స్మార్ట్ సిటీ అవినీతిలో సునీల్ రావు జైలుకు పోవడం ఖాయం**
**-కాంగ్రెస్ నాయకుడు నందెల్లి ప్రకాష్ హెచ్చరిక**



**చురకలు విలేఖరి,కరీంనగర్, జనవరి, 24 :** వెన్నుపోట్లకు కేరాఫ్ అడ్రస్ మాజీ మేయర్ తోడేలు సునీల్ రావు అని ఆయన కొద్ది రోజుల్లో కేంద్రమంత్రి బండి సంజయ్ కి వెన్నుపోటు పొడవడం ఖాయమని మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకుడు నందెల్లి ప్రకాష్ ఆరోపించారు. సొంత సామాజిక వర్గ నేతలు చొక్కారావు ఎమ్మెస్సార్ వినోద్ కుమార్ అనగదొక్కిన చరిత్ర సునీల్‌రావుది అని మండిపడ్డారు . నీవా రాజేందర్రావును విమర్శించేది ఖబర్దార్ బిడ్డ పిచ్చి పిచ్చి విమర్శలు చేస్తే సహించేది లేదని సునీల్ రావును హెచ్చరించారు.శనివారం కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నందెల్లి ప్రకాష్ మాట్లాడారు. సునీల్ రావుకు రాజకీయ బిక్ష పెట్టిందే మాజీ ఎమ్మెల్యే జగపతిరావు అని అలాంటి కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన సునీల్‌రావు రాజేందర్ రావుపై విమర్శలు చేయడం శోచనీయమన్నారు. రాజేందర్రావు గల్లీ గల్లీలో పర్యటిస్తుంటే సునీల్ రావు బిజెపి నేతల గుండెలు గుబేళ్లు మంటున్నాయని దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆరోపించారు.ఎక్కడా ఓటమి చెందుతామనే నిస్పృహలో పిచ్చి పిచ్చి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కరీంనగర్ లో జరిగిన స్మార్ట్ సిటీ అవినీతి పనుల్లో సునీల్ రావు జైలుకు వెళ్లడం ఖాయమని రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వినోద్ రావు ఓటమికి మూల కారకుడు సునీల్ రావని ఆరోపించారు.తన సొంత సామాజిక వర్గాన్ని రాజకీయంగా అనగదొక్కిన చరిత్ర ఆయనదని మచ్చలేని నాయకుడు నిజాయితీపరుడు రాజేందర్రావుపై ఇకనుంచి విమర్శలు చేస్తే కుక్కను తరిమినట్టు తరుముతా మని హెచ్చరించారు. కరీంనగర్ ప్రజలు చీకడుతున్న లోపాయికారి ఒప్పందంతోనే కేంద్రమంత్రి బండి సంజయ్ బిజెపిలో చేర్చుకున్నారని ఆరోపించారు. కార్యకర్తలు సునీల్ రావ్ వైఖరి పై మదన పడుతున్నారని బాధపడుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో సునీల్ రావుకు ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. సునీల్ రావు స్మార్ట్ సిటీ పనుల్లో వందలాది కోట్లు దోచుకొని డబ్బు సంపాదించుకొని అక్రమ వ్యవహారాలకు తెర లేపారని నందెల్లి ప్రకాష్ మండిపడ్డారు.రాజకీయ బిక్ష పెట్టిన జగపతిరావు తనయుడు రాజేందర్రావును విమర్శిస్తే సహించ బోమని హెచ్చరించారు.కుక్కను తరిమి నట్టు తరుముతామని పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గండి గణేష్ వెలిచాల రాజేందర్రావు యువసేన జిల్లా అధ్యక్షుడు కాసారపు కిరణ్ కుమార్ నాయకులు కట్ట సంజయ్ కుతాడి సాయి శనిగరపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బారి నుండి రక్షించండి

**-కమిషనర్‌కు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి**



**చురకలు విలేఖరి,హుజురాబాద్, జనవరి 24 :** హుజురాబాద్ పట్టణంలో కొన్ని సంవత్సరాల నుండి వందలాది కోతులు ఇళ్లలో చొచ్చుకొని వచ్చి ఇంట్లో ఉన్న పిండివస్తులను రొట్టెలు ఫలహారా లు పండ్లు ఇలాంటి అన్ని తీసుకొని వెళ్లటం ఎవరైనా వెళ్లి చు చు అని అరవటం వలన వారి మీద దాడి చేయడం గాయపరచటం కరవటం ఇలాంటి సంఘటనలు చాలా మటుకు జరుగుచున్నాయి దాదాపు హుజురాబాద్ పట్టణం లో కోతుల వలన నలుగురు వ్యక్తులు చనిపోయినారు కోతులు కరవడం వలన కుక్క కంటే అధ్వానం కనుక వెంటనే హుజురాబాద్ పట్టణానికి నూతనముగా పదవి బాధ్యతలు చేపట్టిన ఏ వన్ గ్రేట్ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్‌కు హుజురాబాద్ డివిజన్ మజీద్ ఈద్గా కబ్రుస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు హుస్సేన్ ఈరోజు మర్యాదపూర్వకంగా నూతన ముగా పదవి బాధ్యతలు చేపట్టిన హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ కలిసి హుజురాబాద్ పట్టణానికి వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియ జేస్తూ ఆయనకు శాలువా పుష్ప గుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన సందర్భంగా మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలో కోతుల మరియు కుక్కల భారీ నుండి హుజురాబాద్ పట్టణం ప్రజలకు కాపాడాలని అయినకు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. ఎటు చూసినా హుజురాబాద్ పట్టణంలో ఏ వాడలలో చూసిన కూడా కోతులు రోజురోజుకు కోతుల సంఖ్య పెరుగు తుంది అవి ఎక్కడినుండి వస్తున్నాయో అసలు అర్థం కావడం లేదు రోడ్డు మీద నుండి వెళ్ళినా ఇంట్లో వెళ్లిన ఎటు చూసినా కోతులు కనబడతాయి కనుక మున్సిపల్ అధికారులు మరియు అడవి శాఖ అధికారులు కలిసి హుజురాబాద్ పట్టణంలో ఉన్న అన్ని కోతులను పట్టుకొని వెళ్లి భద్రాచలం ఆదిలాబాద్ ఖానాపూర్ కాళేశ్వరం ఇలాంటి అడవి ప్రాంతంలో ఈ కోతులను తీసుకొని వెళ్లి వదలండి అప్పుడే హుజురాబాద్ పట్టణం ప్రజలు ప్రశాంతంగా ఉంటా రని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్‌కు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. గతంలో కూడా హుజరాబాద్ పట్టణం లో ఉన్న కొన్ని కోతులను పట్టుకొని వెళ్లి అడవి ప్రాంతంలో మునిసిపల్ అధికారులు వదిలి వచ్చినారు మరికొన్ని రోజులలో హుజురాబాద్ పట్టణం చుట్టు ప్రక్కన ఎక్కడ చూసినా అక్కడ మళ్ళీ కోతులు కనబడ్డాయి అసలు అర్థం కావడం లేదు కనుక మీరు మున్సిపల్ ద్వారా చురువ తీసుకొని ఈ కోతులను పట్టించి అడవి ప్రాంతంలో వదిలి పెట్టడానికి మీ వంతు మీరు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్‌కు మహమ్మద్ ముజాహిద్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భం గా హుజరాబాద్ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ మాట్లాడుతూ గతంలో నేను పనిచేసిన మున్సిపల్ ప్రాంతాలలో అక్కడ కూడా ఇలాంటి ఇబ్బందులు ఉంటే అక్కడ కూడా కోతులను పట్టుకుని వెళ్లి అడవి ప్రాంతంలో వదిలి పెట్టినాను అని తెలిపారు.హుజరాబాద్ పట్టణంలో కూడా ఎక్కువ సంఖ్యలో ఉన్న కోతుల భారీ నుండి హుజురాబాద్ పట్టణం ప్రజలకు కాపాడాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

# గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు అవుతాం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 24 :** గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరం భాగస్వాములు అవుతామని గుండారం గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు పేర్కొన్నారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్య కార్మికుల ఖాళీలు భర్తీ చేయాలని, మహిళ శక్తి భవనాల నిర్మాణం కొరకు ప్రభుత్వ భూమి అన్వేషించుట గురించి, గ్రామంలో ప్రత్యేక కార్మికులను నియమించి గ్రామంలో పరిశుద్ధ పనులు వేగవంతం గా చేయుటకు తీర్మానాలు చేశారు. అలాగే గ్రామంలోని ప్రతి ఒక్కరూ గ్రామ విద్యలో భాగస్వాములు కావాలని సర్పంచ్ పోచాలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ అంబిరి రాజేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి బచ్చల ప్రసాద్,ఐకెపి సీసీలు బిక్షపతి, మల్లయ్య, వార్డు సభ్యులు బొడ్డు రవి, గాదెలత, థా మేర దేవయ్య, పిడుగు ఎల్ఐసి సదయ్య, గరిగంటి కృష్ణ, కారోబార్ రాచకొండ భీమరాజు, ఐకెపి వివో లు కలవేన రజిత, ఆకుల లత, పిల్లి విజయలక్ష్మి, సింగం లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిలర్ బరిలో కవి, రచయిత ఎర్ర రమేష్




**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జనవరి 24 :** రాబోయే హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 29వ వార్డు నుండి బీఎస్పీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్టు కవి, రచయిత ఎర్ర రమేష్ (ఎర్రశ్రీ) తెలిపారు. శని వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఓటును అమ్ముకోవద్దని నిజాయితీగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. తాను 1989 నుండి బిఎస్పీలో కొనసాగుతున్నారని, మనువాద పార్టీలతో ప్రజలు మోసపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ బహుజన రాజ్య స్థాపనలో భాగస్వాములు కావాలని, నేటి రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు డబ్బులు సంపాదించుకోవడం అక్రమాలకు పాల్పడడం జరుగుతోందని, సేవా భావాన్ని విడనాడారని ఆయన అన్నారు. దీనికంతటికీ కారణం ఓటు హక్కు ఆయుధమని దానిని వినియోగించుకోవడంలో నిర్లక్ష్యమేనని తనను గెలిపిస్తే ప్రశ్నించే గొంతుకగా మారతానని ఎర్ర శ్రీ స్పష్టం చేశారు.

# విద్యార్థులకు టీ షర్టులు సాక్స్‌ల ప్రధానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 24 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టీ షర్టులు సాక్స్ శనివారం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ 26 జనవరి గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం విద్యార్థులందరికీ టీ షర్టులు సాక్స్ అందజేయడం జరిగిందన్నారు వీటిని వార్డు సభ్యుడు ఎస్.కె సమద్ కుమారుడు అవేజ్ స్మారకార్థం వీటిని అందజేయడం జరిగిందన్నారు అలాగే పాఠశాలకు మంచినీటి వాటర్ ప్లాంట్ కూడా అందిస్తున్నారని తెలిపారు విద్యార్థులకు ఎలాంటి సౌకర్యం కావాలన్నా గ్రామపంచాయతీ పాలకవర్గం వారికి అందించడానికి సిద్ధంగా ఉందన్నారు చదువులో మంచి ప్రావీణ్యం సంపాదించాల ని ఉపాధ్యాయులు చక్కటి విద్యాభ్యాసాన్ని అందించాలని అన్నారు ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి విద్యార్థుల టాయిలెట్లకు 5వేలు రూపాయల నగదు విరాళాన్ని అందించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ఆటలలో గెలుపొందిన వారికి ప్రైజ్ లు ఇవ్వడానికి ముందుకొచ్చిన పంచాయతీ పాలకవర్గాన్ని స్వీట్లు ఇవ్వడానికి అంగీకరించిన జనహిత యూత్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జాఫర్ వార్డు సభ్యులు మహేందర్ సాయి కృష్ణ జెల్ల రవి జెల్ల గణేష్ దివ్యభారతి.బాలు విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పెగడపల్లి ఎంపీడీఓను మర్యాదపూర్వకంగా కలిసిన గ్రామ సర్పంచులు



**చురకలు విలేఖరి పెగడపల్లి,జనవరి 24 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని వెంగళాయిపేట గ్రామ సర్పంచ్ మోకెనపెల్లి గోపాల్,8వ వార్డు సభ్యులు శ్రీరాం నర్సయ్య, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు గసికంటి గోపాల్, మ్యాకవెంకయ్య పల్లి గ్రామ సర్పంచ్ జీల రాకేశ్,ఏడుమోటల పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మ్యాక తిరుపతి రెడ్డి పెగడపల్లి ఎంపీడీఓ ప్రేమ్ సాగర్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎంపీడీ ఓను శాలువాతో సత్కరించారు.గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు గురించి ఈ సందర్భంగా చర్చించారు.గ్రామాలలోని ప్రజలకు మౌలిక వసతుల కల్పన కొరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓను కోరారు.

# దేరా వేసుకోడానికి కూడా బాలసంతులోల్లకు ఈ ఊర్లో జాగలేదా,,,?

**-కబ్జా కోరుల చేతుల్లోకి వందలాది ఎకరాలు ! -ప్రభుత్వ భూమిలో వేసుకున్న దేరాలను బలవంతంగా కూల్చివేసిన శ్రీనివాస్ రావు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 24 :** ఒకప్పుడు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామము పీపుల్స్ వార్ నక్సలైట్లకు కంచుకోటగా ఉండే గ్రామంలో వందలాది ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి కబ్జా కోరుల పాలు కాగా ప్రభుత్వ అధికార యంత్రాంగం జారీ చేసిన ఆధార్‌కార్డు,ఎలక్షన్ కార్డు రేషన్ కార్డులు కలిగి ఉన్న జానెడు జాగలేని కడు నిరుపేద బాలసుంతుల 5కుటుంబాలు గత 15సంవత్సరాల కు పైగా అక్కడ నివాసమై ఉంటున్నాయి,ఆ నిరుపేద కుటుంబాలు గ్రామస్తుల పాడి గేదెలను కాయడానికి జీతముండ గా మరికొందరు స్వంతంగా మేకలను పెంచుకుంటున్నారు.మరికొందరు గ్రామస్తులకు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ తమ పిల్లలను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తూ, కుటుంబాలను పోషించుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నారు,గత పదిహేను సంవత్సరాలకు పైగా గ్రామంలో నివాసమై ఉంటున్న వీరికి ఉండడానికి ఇండ్లు లేవు కుండలొాక మెతుకులేని ఈకడు నిరుపేద కుటుంబాలు ఊరికి చివరణ న గ్రామస్తులకు చెందిన పట్టా భూము ల్లో దేరాలు వేసుకొని నివాసమై ఉంటు న్నారు,కాగా ఇట్లా ఎన్నిరోజులు ఉండుమంటారని గ్రామ పెద్దలను కలిసి విన్నవించుకోగా గ్రామంలోని సర్వే నంబర్ 79లోని10ఎకరాల ప్రభుత్వ భూమిలో దేరాల మందం చదను చేసుకొని ఉండుమని గ్రామపెద్దలు చెప్పగా బాలసంతుల కులానికి చెందిన సాయిలు ఎల్లయ్య నాగరాజులు దేరా లు వేసుకోగా రాయేశం,అశోకులు సుమారు 40వేల రూపాయల వరకు ఖర్చుపెట్టి చదను చేసుకొని దేరాలు వేసుకోవడానికి ప్రయత్నించగా సర్వే నంబర్ 79లోని ప్రభుత్వ భూమి పక్కనే గల పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన 10 ఎకరాల ఆసామి చీటి శ్రీనివాస రావు వారి తల్లి లక్ష్మీల్లు దౌర్జన్యంగా వారిని నానా బూతులు తిడుతూ తమ పైకి దాడి చేయడానికి దౌర్జన్యంగా వచ్చి దేరాలను చించి వేసి అదే సమయంలో తినడానికి వండుకుంటున్న అన్నంలో మట్టి కొట్టి విధ్వంసం సృష్టించారని అ సమయంలో సర్పంచ్ భర్త అక్కడే ఉండికూడా తమ గురించి శట్టించుకోలే దని వారిపై బహిరంగ విచారణ చేపట్టి చట్టపరంగా శిక్షించాలని జిల్లా ఎస్పీకి బాలసంతులవారు విజ్ఞప్తి చేశారు.గత 15 సంవత్సరాలుగా నివాసమై ఉంటున్న గుంటేడు జాగలేని తమకు నివాస స్థలాలు కేటాయించి



ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని వారు ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాసుకు సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డికి,జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.తమను ఓట్ల కోసం వాడు కోకుండా తమ కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు,కడు నిరుపేద బాల సంతుల కుటుంబాలను ఇబ్బందులకు గురిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మి మాదిగ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కనకట్ల మహేందర్ ముదిరాజ్ కోరారు ఆ కుటుంబాలకు న్యాయంగా నివాస స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మి మాదిగ,స్థానిక కాంగ్రెస్‌పార్టీ నాయకులు కనకట్ల మహేందర్ ముదిరాజ్ కోరుతున్నారు.

# కొండగట్టు ఈవో దురుసు ప్రవర్తనపై చర్యలు తీసుకోవాలి

**-కొండగట్టు ఈవో దురుసు ప్రవర్తన పై చర్యలు తీసుకోవాలి**



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 24 :** జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో అర్చకులపై దేవస్థానం ఈఓ దురుసు గా వ్యవహరించిన ఘటన తీవ్ర కల కలం రేపింది.ఈ నెల 24న అర్చకుల ను పరుష పదజాలంతో దూషిస్తూ అవమానకరంగా మాట్లాడిన తీరును ఖండిస్తూ ధూపదీప నైవేద్య అర్చక సంఘం జగిత్యాల జిల్లా శాఖ శనివారం నిరసన వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా కొండగట్టు దేవస్థానం అర్చకులకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ సంఘీభావ కార్య క్రమం నిర్వహించారు.అర్చకుల గౌరవం ,సంప్రదాయాలు,దేవాలయ ఆచార వ్యవస్థను కించపరిచే విధంగా అధికా రుల ప్రవర్తన ఉండకూడదని స్పష్టం చేశారు.అనంతరం అర్చకులు మాట్లాడు తూ దేవాలయాల్లో సేవ చేసే అర్చకుల పై అధికారుల దురుసు ప్రవర్తన సహించేది కాదు. ఇది కేవలం వ్యక్తిగత అవమానం కాదుడ సంప్రదాయ ధర్మ వ్యవస్థపై దాడి అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత ఈఓపై కఠిన చర్యలు తీసుకోవాలని, అర్చకుల గౌరవాన్ని కాపాడేలా స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని అర్చక సంఘం డిమాండ్ చేసింది. దేవాలయ పరిపాలనలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అధికారులు భక్తుల విశ్వాసాన్ని, అర్చ కుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయకుండా సంయమనం పాటించాల్సిన అవసరం ఉందని సంఘ నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ధూపదీప నైవేద్య అర్చక సంఘం నాయకులు నాగరాజు మహేంద్ర చార్య, తిరుక్కోవేల గోపాలస్వామి, శ్రీ పెరంబుదూర్ కిరణ్ స్వామి, అలువాల శ్రీధర్ స్వామి, కూర్మచలం లక్ష్మీనారాయణతో పాటు పలువురు అర్చకులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాల రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**చురకలు విలేకరి, రాయికల్, జనవరి 24 :** ప్రజల ప్రాణాల రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పోలీస్ శాఖ నిర్వహిస్తున్న ఆరైవ్..ఆలైవ్ కార్యక్రమం ప్రశంసనీయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శనివారం రాయికల్ పట్టణం లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్ర మంలో భాగంగా ఆరైవ్.. ఆలైవ్ పోస్ట ర్ను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,డిఎస్పీ రఘు చందర్లతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడు తూ ప్రజల ప్రాణాల రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రోడ్డు భద్రతపై పోలీస్‌శాఖ చేపడుతున్న "ఆరైవ్... ఆలైవ్" కార్యక్రమం ఎంతో ప్రశంస నీయమన్నారు. చిన్న చిన్న తప్పిదాలు, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్ల కారణాలతో ఎంతో మంది రోడ్డు ప్రమాదాల్లో విలువైన ప్రాణాలు కోల్పో తున్నారన్నారు.రోడ్డు ప్రమాదాలు తగ్గించాలని,వాటితో కలిగే ఇబ్బందుల పై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఆరైవ్...ఆలైవ్ కార్యక్రమాని పోలీస్ శాఖ నిర్వహిస్తున్నారని తెలిపారు. రోడ్డు




ప్రమాదాలు ముఖ్యంగా ఓవర్ స్పీడ్, డ్రంక్ అండ్ డ్రైవ్ ద్వారా అవుతున్నా యని వివరించారు.ద్విచక్ర వాహన దారులు తప్పని సరిగా హెల్మెట్ పెట్టు కోవాలని సూచించారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ వాహ నాలు నడిపే ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ ఒక పోలీస్ శాఖ వారి బాధ్యత కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసు కొని రోడ్లపై ప్రయాణించే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి,ఇబ్రహీంపట్నం,జనవరి 24 :** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో శనివారం మండల దూపదీప నైవేద్యం పథక అర్చకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఎన్నుకన్నారు. అధ్యక్షునిగా మఠం మల్లికార్జున, కోశాధికారిగా నవీన్ శర్మలను ఎన్నుకన్నారు. అనంతరం నంది అవార్డు అందుకున్న కేశపు కిషన్ శర్మను సంఘ సభ్యులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల దూపదీప, నైవేద్యం అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి చిత్రపటానికి క్షీరాభిషేకం



**చురకలు విలేకరి,ధర్మపురి,జనవరి 24 :** బుగ్గారం మండల కేంద్రంలోని సాంబశివ నాగేశ్వర ఆలయం వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిర్మాణానికి రూ.20లక్షల నిధులను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంజూరు చేయించారు. శనివారం నిధుల మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల సుభాష్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మంత్రి అడ్లూరి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్,బుగ్గారం సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య,ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్,కోడిమ్యాల రాజన్న, తాడెపు లింగన్న,దసర్తి పోసన్న,పోనకంటి కైలాసం, బెజ్జారపు రాజు,పెద్దనవేణి రాగన్న నక్క శంకర్,పరుమాల సత్తన్న, సమీద్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రారంభం



**చురకలు విలేఖరి పెగడపల్లి, జనవరి 24 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని ఎల్లాపూర్ క్లస్టర్ పరిధిలోని రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు .వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాజారాం పల్లి గ్రామ పంచాయతి కార్యాలయంలో ఎల్లాపూర్ క్లస్టర్ పరిధిలోని ఎల్లాపూర్, రాజరాంపల్లి, రాంభద్రుని పల్లి, కీచులాటపల్లి గ్రామాల రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ (కేవైసీ) కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజారాం పల్లి గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్,ఉప సర్పంచ్ ఎగుర్ల మహేంధర్, పంచాయతి కార్యధర్శి శీలం నరేంధర్, వ్యవసాయ విస్థరణ అధికారి అక్షయ్ కుమార్,మండల కాంగ్రెస్ నాయకులు మిట్టపెల్లి రాజేంధర్ రెడ్డి,వార్డు సభ్యులు మంద శ్రీనివాస్ గౌడ్, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## చేనేత ఐక్యవేదిక జగిత్యాల జిల్లా సహాయ కార్యదర్శిగా వేముల మల్లేశం

**చురకలు విలేఖరి పెగడపల్లి, జనవరి 24 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని కీచులాట పల్లి గ్రామానికి చెందిన వేముల మల్లేశం ను చేనేత ఐక్యవేదిక జగిత్యాల జిల్లా సహాయ కార్యదర్శి గా నియమించినట్లు చేనేత ఐక్యవేదిక క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు గాజుల గంగ మల్లేశం శనివారం ఒక తెలిపారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని గాజుల గంగ మల్లేశం అందజేశారు. ఈ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు సిరిసిల్ల సురేష్ కు ఈ సందర్భంగా వేముల మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలంధర్, లక్ష్మి నారాయణ. కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ కార్యకర్తలకు అండగా ఉంటా

**-జగిత్యాల పరిణామాలను అధిష్టానవర్గం పరిశీలిస్తుంది**
**-ఓటమిపాలైన తనకు మద్దతుగా జీవన్ రెడ్డి నిలిచారు**
**-జీవన్ రెడ్డి సూచించిన హామీలను అమలు చేస్తా.**
**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, రాయికల్, జనవరి 24 :** కిందిస్థాయి కార్యకర్త నుండి వచ్చా తనకు కార్యకర్తల కష్టం విలువ తెలుసని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం కమిషన్ల కోసం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని పరిస్థితి నుండి ప్రజాపాలనలు ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందుతున్నాయన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే కలిసే పరిస్థితి లేకుండే అని ప్రజా పాలల్లో కార్యకర్త కూడా ముఖ్యమంత్రిని కలిసే వెసులుబాటు కల్పించిందన్నారు. మహాలక్ష్మి పథకం అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందని తెలిపారు. జీవన్ రెడ్డి సూచించిన మాదికుంట అభివృద్ధి, జగన్నాథ్ పూర్ వంతెనకు శంకుస్థాపన, ప్రభుత్వ ఆసుపత్రి స్థలం అన్యక్రాంతం కాకుండా ఏర్పాటు, ఫైర్ స్టేషన్ మంజూరు వంటి హామీలను అమలు చేద్దాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జగిత్యాల పరిణామాలను గ్రహిస్తుందని, సీనియర్ కార్యకర్తలకు వెన్నంటి ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు మున్సిపల్ ఎన్నికల్లో సీట్లు ఇచ్చేందుకు పార్టీ అధిష్టాన వర్గం ఖచ్చితమైన వైఖరితో ఉందన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి చొరవతోనే తాను మంత్రి అయ్యాయని కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అందుకు తానే నిదర్శనమన్నారు. చివరిదాక మంత్రి వర్గంలో తన పేరు లేదని చివరి నిమిషంలో తాను పడ్డ కష్టాన్ని గ్రహించి పార్టీ పెద్దలు తనకు మంత్రి పదవి కట్టబెట్టారని తెలిపారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని మనకు మంచి రోజులు వస్తాయని చెప్పారు. పార్టీ కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసేదాక పని చేయాలన్నారు. రాయికల్ మాదిగ కుంట అభివృద్ధికి కృషి చేస్తనని హామి ఇచ్చారు. జీవన్ రెడ్డి విజ్ఞప్తితో జగన్నాథ్ పూర్ బోర్నపల్లి బ్రిడ్జి మంజూరుకు తను మొదటి సంతకం చేసానన్నారు.

**కార్యకర్తల శ్రమ ఫలితంతోనే ప్రభుత్వం ఏర్పడింది**

**యూనివర్సల్ అభివృద్ధి ..వ్యక్తిగత అభివృద్ధి కాదు**

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

జెండా మోసిన కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రభుత్వం అండగా నిలవాలని కార్యకర్తల శ్రమ ఫలితంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. కొంతమంది అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పనిచేస్తున్నానని అనడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం అన్ని నియోజకవర్గ, మున్సిపాలిటీల అభివృద్ధికి యూనివర్సల్ గా పథకాలను నిధులు కేటాయిస్తుందన్నారు. అభివృద్ధి అంటే నిరుపయోగంగా ఉన్న రాయికల్ ,జగిత్యాల్, బీర్పూర్ ఫిల్టర్ బెడ్ కు ఒక్కొక్క దానికి ఐదు కోట్లు చొప్పున 15 కోట్లు నిధులు, సిసి రోడ్లకు 10 కోట్లు, జగన్నాథ్ పూర్ బ్రిడ్జికి 17 కోట్లు, ధర్మపురి గోదావరి పరివాహ ప్రాంతానికి శుద్ధికి 25 కోట్లు, మాదిగ కుంట శుద్ధికి 6 కోట్లు, గతంలో బోర్నపల్లి బ్రిడ్జికి 70 కోట్లు నిధులు తీసుకురావడం అభివృద్ధి అంటారన్నారు. విద్య ప్రాధాన్యమిస్తూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్లు రాష్ట్రవ్యాప్తంగా 100అనుమతి ఇచ్చారని మనకు కూడా వచ్చిందన్నారు. ఏ సి డి నిధులతో తాను రాయికల్ పట్టణంలో నీటి కొరత ఉన్న సుమారు 6 వార్డులకు నీరు అందించేందుకు కృషి చేశానన్నారు. మాయకుంట శుద్ధి చేసేందుకు అంచనా విలువలు చేపట్టానని తెలిపారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు గాజెంగి నందయ్య,పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,మాజీ జెడ్పటిసి గోపి మాధవి రాజరెడ్డి, మాజీ కౌన్సిలర్ మ్యాకల అనురాధ,మహిళ అధ్యక్షురాలు మమత,గుర్రం మహేందర్‌గౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మాలవత్ ప్రసాద్,ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్ ,పట్టణ అధ్యక్షులు నాగరాజు,నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య, కడకుంట్ల నరేష్,షాకీర్, మున్ను, రాకేష్,కొత్తపెల్లి గోపాల్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహాన్ని నింపిన అల్ఫోర్స్ గర్ల్స్ ఇ-టెక్నో పాఠశాల

# "తరంగ్" వార్షికోత్సవ వేడుకలు




**చురకలు విలేఖరి,కరీంనగర్, జనవరి, 24 :** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే నైతిక విలువల పట్ల అవగాహన కల్పించాలని మరియు సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా ప్రోత్సాహం అందించాలని డి.సాధన , చైర్ పర్సన్ ఎల్ ఆర్ ఏ టి మరియు అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్, కరీంనగర్ అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తో స్థానిక రేకుర్తి రోడ్ లో గల ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో వేడుకగా నిర్వహించినటువంటి "తరంగ్" పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు సమాజం గురించి అవగాహన కల్పించాలని మరియు చక్కటి ప్రణాళికల ద్వారా విజయం సాధించడం లక్ష్యంగా ప్రోత్సాహం అందించడం ద్వారా సమాజంలో సుస్థిర స్థానాన్ని పొందుతారని వారు చెప్పారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు కావలసినటువంటి వనరులను సమకూర్చి వారిని ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ ఉండాలని చెప్పారు. విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వినోదంతో పాటు చదువు పట్ల ఆసక్తి కలుగుతుందని మరియు విజయాలను చాలా సులభంగా సాధించగలుగుతారని వారు తెలుపుతూ క్రమశిక్షణతో పాటు అంకితభావం కలిగినటువంటి విద్యార్థులకు అద్భుతమైన భవిష్యత్తు ఉండడమే కాకుండా పటిష్టమైన స్థానాలలో ఉంటారని వారు చెప్పారు .ప్రతి ఒక్కరు తల్లిదండ్రుల మాటలను అనుసరించాలని మరియు ఉపాధ్యాయులు బోధించినటువంటి విషయాలను సాధన చేసి ఘనవిజయాలను సొంతం చేసుకోవాలని వారు సూచించారు అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నరేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో చక్కటి విద్యను అందించడం జరుగుతుందని మరియు వారు వివిధ స్థాయిలలో స్థిరపడడం చాలా గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు. విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించాలని మరియు తరగతి గదిలో బోధించిన విషయాలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని తద్వారా వాటిలో పట్టు సాధించగలుగుతారని చెప్పారు నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని మరియు పుస్తక పఠనాన్ని పెంపొందించుకోవాలని వారు సూచించారు. తల్లిదండ్రులు సైతం వారి పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని మరియు నైతిక విలువలను పెంపొందించవలసినటువంటి అవసరం చాలా ఉందని వారు గుర్తు చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకంగా జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని ప్రదర్శించినటువంటి పలు అవగాహన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి వార్షిక ప్రణాళికలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
**-మెట్‌పల్లిలో రూ.18.70 కోట్ల అభివృద్ధి పనులకు శంఖుస్థాపన**

**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జనవరి 24 :** అభివృద్ధి,సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం మెట్‌పల్లి పట్టణంలో రూ. 18.70కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్, అధికారులతో కలసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్సారెస్పీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణంలోని మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ మహిళలను ఇందిరా మహిళా శక్తి ద్వారా తెలంగాణ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంలో భాగంగా మహిళలను ఆర్థికంగా, వ్యాపార పరంగా,అన్నిరకాలుగా ముందంజలో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన ఈరోజు అమలు చేస్తున్న సందర్భంగా మొదటి సంతకం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకం ఉచిత బస్సు మహిళలు రాష్ట్రంలో ఎక్కడికి ప్రయాణించిన ఉచితంగా ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. తెలం గాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను విద్య,వైద్యం,మహిళాభివృద్ధికి ఇస్తుందని, మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో అన్నిరకాల పథకాలను మహిళల పేరుమీదనే అమలు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, సోలార్ పవర్ ప్లాంట్ లు, పెట్రోల్ బంక్, మహిళలకు వడ్డీ లేని ఋణాలు, అద్దెకు బస్సులు, ఉచిత స్కూల్ యూనిఫామ్స్ అందిస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వ పని చేస్తుందని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 24 :** జగిత్యాల జిల్లా గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జనవరి 26 గణతంత్ర దినోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత పరిశీలించారు. ఈ సందర్భంగా వేదిక నిర్మాణం, పతాకావిష్కరణ స్థలం, సాంస్కృతిక కార్యక్రమాల ప్రాంగణం, స్టాల్స్, పార్కింగ్, భద్రతా చర్యలు వంటి అంశాలను ప్రత్యక్షంగా సమీక్షించారు. జిల్లావ్యాప్తంగా జరిగే కార్యక్రమాలకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, డి ఆర్ డి ఓ మరియు మున్సిపల్ సంబంధిత అధికారులతో సమన్వయం పెంచుతూ భద్రతా బందోబస్తును, ఏర్పాట్లను ఘనంగా నిర్వహించాలని సూచించారు ఆహ్వానితులకు, విద్యార్థులకు మరియు ప్రజలకు అవసరమైన నీటి సదుపాయాలు, వైద్య సిబ్బంది, శానిటేషన్ వ్యవస్థలను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. పతాకావిష్కరణ అనంతరం జరిగే అట్ట హాసపూరిత పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించారు. విధుల్లో ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆమె సూచించారు. ప్రభుత్వ గౌరవాన్ని నిలబెట్టేలా అన్ని ఏర్పాట్లు నాణ్యతతో చేయాలన్నారు జిల్లా ప్రజలంతా గణతంత్ర దినోత్సవాన్ని గౌరవంగా, దేశభక్తి వాతావరణంలో జరుపుకోవాలని ఆహ్వానించారు. ఈ పరిశీలనలో ఆర్డీవో మధు సూదన్, డిఆర్డిఏ రఘు వరన్ డిపిఆర్వో నరేష్, మున్సిపల్ కమిషనర్ స్పందన,కలెక్టరేట్ ఏ.వో హకీం, ఎపిడి సునీత,ఎమ్మార్వో రామ్మోహన్, రెవిన్యూ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది, డిఆర్డిఏ సిబ్బంది,పోలీస్ శాఖ సిబ్బంది,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.